ఆదర్శ సమాజ
నిర్మాణానికి
అతను
కనిపెట్టిన మందు
ఇచ్చిన ఫలితం?

# జీవన సూత్రం

గోపరాజు
నాగేశ్వరరావు
కథ

అదొక అధునాతనమైన లాబొరేటరీ...

నగరానికి దూరంగా, అడవి మధ్యలో చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేసి — విశాలమైన స్థలం మధ్యలో పూర్తి రక్షణతో వుందా లేబొరేటరీ!

ఫెన్సింగ్ లోపల, లేబొరేటరీ చుట్టూ దట్టంగా పెరిగిన సామాజిక అడవిలోంచి రకరకాల జంతువుల అరుపులూ, పక్షుల కిచకిచలూ గాలి తరంగాలవెంట పయనిస్తూ పరిసరాల్లో పరుచుకున్న నిశ్శబ్దాన్ని భంగపరుస్తున్నాయి!

లేబొరేటరీలో మాత్రం మనిషి గాలి పీల్చి వదిలినా స్పష్టంగా వినిపించేంతటి నిశ్శబ్దం గూడుకట్టుకుని వుంది!


లేబొరేటరీ గోడలకు ఆనుకుని ఉన్న పెద్ద పెద్ద బీరువాల్లో గాజు బీకర్లలో దాచిన రంగురంగుల ద్రవాలు అద్దాల్లోంచి కనిపిస్తున్నాయి.

హాలు మధ్యలో, చుట్టూ అద్దాలు బిగించిన తన ప్రత్యేకమైన ఛాంబర్లో నిలబడి కళ్లార్పకుండా దీక్షగా చూస్తున్నాడు సైంటిస్టు ప్రోబా! అతని దృష్టంతా ఎదరగా బల్లమీదున్న పరికరాలమీదే వుంది!

స్పిరిట్ లేంపు వెదజల్లుతోన్న నీలి మంటల్లో కాలిపోతోన్న పరీక్షనాళికకు మల్లేనే ప్రోబా మనసుకూడా సున్నితంగా కాలిపోతున్నట్టుంది!

రెండు క్షణాలకోసారి దీర్ఘంగా నిట్టూరుస్తున్నాడు ప్రోబా!

అలసటతో కుంచించుకునిపోయిన అతడి ముఖంలో రకరకాల భావాలు వ్యక్తమవుతున్నాయి!



ప్రొ॥బా కళ్లు విశాలం చేసుకుని ఆసక్తిగా చూసేదు! నీరిమంట ప్రభావంతో ఉడికిపో లోన్న పరీక్షనాళికలోని తెల్లటి ద్రవం నారింజరంగుపొగలు విరజిమ్ముతోందప్పుడే!

ప్రొ॥బా రెండంగుళాలు ముందుకు జరిగి , నరాలు బిగబట్టి మరీ చూడసాగేడు.

ఆ పరీక్షనాళికలోంచి బిరడా సహాయం తో బిగించబడ్డ సన్నటి గాజుగొట్టం మరో

గాజు బీకర్లోకి కనెక్ట్ వేయబడి వుంది.

ప్రోబా చూపులు ఆ సన్నటి గాజుగొట్టంలోంచి నింపాదిగా జరుగుతూ బీకర్ కేసి కదిలిపోతోన్న ఆ నారింజరంగు పొగలతోపాటే కదుల్తున్నాయి!

బీకర్లో ఆకుపచ్చ రంగులో మెరుస్తోన్న మరేదో ద్రవం కనిపిస్తోంది!

ప్రోబా కళ్లు బీకర్‌మీద కేంద్రీకృతమయ్యాయి!

అప్పుడే, గాజుగొట్టంలోంచి కదిలి వచ్చిన పొగలు బీకర్లోకి వెళ్లి అందులో వున్న పచ్చరంగు ద్రవాన్ని చుట్టుముట్టాయి! దీక్షగా చూస్తోన్న ప్రోబా శరీరంలోని రక్తనాళాలన్నీ టెన్షన్‌తో ఉబ్బిపోయి, రక్తం వేగంగా ప్రవహిస్తూ అతడి తెల్లటి శరీరంమీద పచ్చగా, స్పష్టంగా కనిపిస్తోన్నాయి!

ప్రోబా నొసటికి పట్టిన చెమటను తుడుచుకుని చెయ్యెత్తి వాచ్ కేసి చూస్తూ నించున్నాడు.

ఒక్క నిమిషంలో తన ప్రయోగం ఫలితాన్నిస్తుంది! తన ప్రయోగం సఫలమైతే తన ఇన్నినాళ్ల కృషి ఫలించి తను కోరుకున్న ఆదర్శ సమాజాన్ని రూపుదిద్దే భాగ్యం కలుగుతుంది! ఒకవేళ తన ప్రయోగం ఫెయిలైతే? ఆ ఓటమిని భరించలేక శేష జీవితం మొత్తం భారంగా గడపాల్సి వుంటుంది...

ప్రోబా నొసలు ముడిపడ్డాయి! అతడి కళ్లలో కనిపిస్తోన్న ఆసక్తి వెనక కొద్దిపాటి భయంకూడా వ్యక్తపడకపోలేదు! జయానికీ, అపజయానికీ మధ్య వుండే సన్నటి గీత, జీవితాలను ఎంతగా తారుమారు చేస్తుందో!

ప్రోబా శరీరం సన్నగా వణుకుతోంది!

అతడున్న ఛాంబర్ బయట గ్రంథపఠనంలో, మరేవో చిన్న చిన్న ప్రయోగాల్లో మునిగిపోయిన ప్రోబా అసిస్టెంట్లుకూడా వాళ్ల వాళ్ల పనులను పక్కనపెట్టి తమ బాస్ పరిశోధనా ఫలితం కోసం ఎదురుచూస్తు ఛాంబర్ వెలపలే తారట్లాడుతున్నారు.

భారంగా ఆ నిమిషం గడిచిపోయింది.

బీకర్లో వున్న ఆకుపచ్చ ద్రవం, గాజుగొట్టంలోంచి వచ్చిన నారింజరంగు పొగలతో కలిసి కుతకుతా ఉడుకుతోంది!

సరిగ్గా అప్పుడే బీకర్ క్రింద మండుతోన్న మరో స్పిరిట్ లాంప్‌ను వుంచేడు ప్రోబా!

ఆ బీకరుకూ, మరో గ్లాస్ బౌల్‌కూ సంధానం చేస్తూ బిగించబడ్డ గాజుగొట్టంలోంచి, ఆవిర్లాంటి తెల్లటి పొగలు ప్రయాణం ప్రారంభించేయి!

ఇదే చివరి మజిలీ! తన జీవిత ధ్యేయం నెరవేరేందుకు. ప్రోబా కళ్లు చింపుకుని అలాగే చూస్తూ నించున్నాడు.

ఐస్ గడ్డమీద బిగించిన గ్లాస్ బౌల్లోకి తెల్లటి పొగలు వచ్చి చేరుకున్నాయి! ఆ తెల్లటి పొగలు బౌల్లో ఆవిరి రూపంనుంచి క్రమంగా ద్రవరూపం చెందాలి. ఆ ద్రవం ఎర్రగా వుండాలి!

అలా జరిగితే ప్రయోగం విజయవంతమైనట్టే!

ఎందుకోగాని ప్రోబా గుండెలోంచి దుఃఖం తన్నుకొస్తోంది.

గ్లాస్ బౌల్ వేపే పిచ్చిగా చూస్తున్నాడు ప్రోబా! అతడి అంతరంగంలో ఏదో హోరు ...

స్మృతిపథంలో లీలగా వెక్కిరిస్తూ కనిపిస్తున్నాయి, ఎన్నెన్నో నేరాలూ, ఘోరాలూ ...

మనిషి మనసు సంకుచితమైపోతోంది! నరనరానా స్వార్థం పేరుకుని పోతూ తన మనుగడకోసం యావత్ ప్రపంచాన్నీ భస్మం చేసేందుకైనా వెనుకాడని రాక్షసత్వం మనిషిలో తొంగిచూస్తోంది!

తన ప్రయోగం విజయవంతమై ఆ ఎర్రటి ద్రవం ఏర్పడితే దాన్ని మనుషులకు ఇంజెక్ట్ చేయాలి. అలా చేస్తే మనుషులు మారిపోతారు. స్వార్థం అంతరిస్తుంది. మనిషి కేవలం తనకోసం కాకుండా సాటిమనుషులకోసం పాటుపడతాడు. తన కులం, తన మతం, తన దేశంలాంటి సంకుచితత్వాన్ని మర్చిపోయి భూగోళం మొత్తానికీ ప్రేమను పంచుతాడు. విశ్వమానవ కళ్యాణం కోసం శ్రమిస్తాడు!

మనిషి పరిధి విస్తృతమవుతుంది. దోపిడి పీడనలు ఎరగని సుఖమయ ప్రపంచం తయారౌతుంది!

ప్రొ॥బా ఛాతీ ఉబ్బింది! గుండెనిండా గాలి పీల్చి వదిలేడు.

గ్లాస్ బౌల్లోంచి కళ్లు మిరుమిట్లు గొల్పే ఎర్రటి కాంతి కనిపించింది!

అంతే — ఆ క్షణంకోసమే చాలాకాలంగా ఎదురుచూస్తున్నాడు ప్రొ॥బా.

“సక్సెస్!” అంటూ గావుకేక పెట్టేడు

ఆనందం పట్టలేకపోతూ చిన్నపిల్లాడిలా గెంతసాగాడు!


ప్రపంచ చరిత్రలో ఒక నూతనాధ్యాయం మొదలుకాబోతోంది!

పరస్పర వైరుధ్యాలులేని ఒక నూతన సమసమాజం ఆవిర్భవించబోతోంది!

◇ ◆ ◇

“సార్! ముందుగా మనం అనుకున్నట్టు ఎర్రద్రవాన్ని కొన్ని కోతులకు ఇంజెక్టు చేశాం. ఆ కోతులిప్పుడు సామాజిక అడవిలో యధేచ్ఛగా తిరుగుతున్నాయి. ఇంజక్షన్ ప్రభావం వాటిమీద ఎలావుందో గమనిద్దాం.

## డైరెక్టరీ కబుర్లు



బొంబాయిలో ఈ మధ్య కొత్తగా టెలిఫోన్ డైరెక్టరీలు వెలువడ్డాయి. 3072 పేజీల ఈ టెలిఫోన్ డైరెక్టరీలో 142 పేజీలు 'షా', 'మెహతా' అనే పేర్లతో నిండిపోయాయిట! 'షాహ్' అనే పేర్లున్నవారు 35 వేలు అయితే, మెహతా పేర్లవాళ్లు 11వేలు, దేశాయి పేరుగలవారు నాలుగువేలు, గాంధీ, పారేఖ్ అనే పేరుగలవారు 3,500మంది ఉన్నారుట.

— అచ్యుతుని రాజ్యశ్రీ

సైడ్ ఎఫెక్ట్స్ చూసుకోవాలికదా?'' అన్న సైంటిస్ట్ చేకూకావేపు చూస్తూ సాలోచనగా తల పరికించాడు ప్రోబా.

నిజమే! సైడ్ ఎఫెక్ట్స్ గమనించాలి. ఆ మందు ప్రభావం కోతులమీద సక్రమంగా పనిచేసి, ఎలాంటి ఇతర దుష్పరిణామాలు సంభవించకపోతే అప్పుడు ఆ ద్రవాన్ని ప్రపంచ మానవుల శరీరాల్లోకి ఇంజెక్ట్ చేయాలి.

అసిస్టెంట్ చేకూకా వెంట, కోతుల్ని గమనించేందుకు బయటకు కదిలాడు ప్రోబా!

పరస్పరం కొట్లాడుకోవడం, మరంతలోనే మామూలుగా కలిసిపోవడం కోతుల సహజస్వభావం! కానీ ఇంజక్షన్ ప్రభావంవల్ల ఆ కోతులన్నీ ఎంతోఅన్యోన్యంగా వున్నాయి.

సైంటిస్టులిద్దరూ దూరంగా నిలబడి వాటినే గమనిస్తున్నారు! వారి వెంట మరి కొంతమంది స్వదేశీ సైంటిస్టులూ, లేబొరేటరీ సిబ్బంది నిలబడి వున్నారు.

చేకూకాది ఏ దేశమో ఎవ్వరికీ తెలీదు. ఆయనకూడా ఎప్పుడూ తన స్వదేశం ఫలానా అని చెప్పలేదు. కానీ స్వయంకృషితో చదువునూ, విజ్ఞానాన్ని పెంచుకున్నాడు. అమెరికాలో పరిశోధనలు చేసి చివరికి ప్రోబా ఆహ్వానంమీద అతనివెంట ఇండియాకొచ్చేడు.

అడుగడుగునా ధార్మికత తొణికిసలాడే ఈ పవిత్ర భారతదేశంనుంచే తన కార్యక్రమం నిర్వహించాలని ప్రోబా ఆశయం! ఈ దేవతల గడ్డమీంచే విశ్వమానవ కళ్యాణానికి ఓంకారం చుట్టాలి! అందుకే తన ప్రయోగాన్ని మన దేశంలో ప్రారంభించాడు ప్రోబా. భారత ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్నికూడా తిరస్కరించి, స్వంత ఖర్చుతో పరిశోధన జరిపేడు.

తనకు చేదోడువాదోడుగా చేకూకా రాత్రింబవళ్లూ ఎంతగానో సహకరించేడు.

ప్రోబా తలతిప్పి చేకూకాకేసి ఒకసారి అభిమానం వర్షించే కళ్లతో తనివిదీరా చూశాడు.

అతని చూపుల్లో అనంతమైన భావాలు కెరటాల్లా లేచిపడుతో...

'డియర్ చేకూకా! నీ సహకారం మరువలేనిది...' ప్రోబా అనుకున్నాడు మనసులోనే!

చేకూకా అదేం గమనించడంలేదు.

చూపుల్ని కోతులకేసే కేంద్రీకరించి దీక్షగా అటే చూస్తూ నించున్నాడు.

సెకండ్ల రూపంలో కాలం నిదానంగా కరిగిపోతోంది!

'ఫెంటాస్టిక్!' పెద్దగా అరిచాడు చేకూకా!

ప్రోబాతో సహా అందరూ అటువేపే చూశారు.

ఇంజక్షన్ ప్రభావంవల్ల కోతులు చాలా సౌమ్యంగా వున్నాయి. ఒకదాని వడిలో మరొకటి తలపెట్టుకుని మధ్యమధ్యలో ఆబగా నాలుకలతో నాక్కుంటూ ప్రేమను వ్యక్తపరుస్తున్నాయి.

జ్ఞానం పండినట్టో, ఆ కోతులన్నీ గంభీరంగానూ, కదిపితే చాలు అనురాగం వర్షించే ప్రేమ మేఘాల్లా హుందాగా...

ఆ కోతుల్లో రెండు సోమరి కోతులున్నాయి. గతంలో అవ్వెప్పుడూ తమ ఆహారం కోసం కృషిచేసిన దాఖలాలే లేవు. సామాజిక

అడవిలో తిరిగి కాయా, కసురూ తెచ్చుకున్న ఇతర కోతులమీద దాడిచేసి వాటి ఆహారం లాక్కుని తింటం తప్ప ఆ సోమరి కోతులకు శ్రమ అంటే అప్పటికి తెలీదు!

ఇంజక్షన్ ప్రభావం ఆ సోమరి కోతుల మీద విచిత్రంగా వుంది!

ఆ రెండు కోతులు చేతుల్తో పొట్టలు చూపిస్తో 'ఆకలి' అంటూ మిగతా కోతులకు సైగచేసి వింతగా శబ్దాలు చేస్తూ గారాలు పోతున్నాయి.

జీవన విధానంలో ఎలాంటి మార్పూ లేకపోయినాగానీ ఆ రెంటి ప్రవర్తనలో మాత్రం చాలా తేడా వచ్చింది. వెనుకటి కరుకుతనం పోయింది. తమమీద అనురాగం కురిపిస్తున్న ఇతర కోతులకు ఆహారం తెమ్మని సైగచేసి చెప్పి తమ బాధ్యత పూర్తయినట్టు హాయిగా చెట్టుకొమ్మలమీద విశ్రాంతిగా కుదురుకున్నాయి ఆహారంకోసం ఎదురుచూస్తూ.

వాతావరణంలో ఏదో మార్పొచ్చింది!

కోతుల కిచకిచలతో అక్కడి పరిసరాలు మార్మోగుతున్నాయి!

సైంటిస్టులు ఆశ్చర్యంగా చూడసాగేరు.


ఎక్కడివోకాని కొత్తగా ఓ పది కోతులు చెట్లమీంచి గెంతుతో ఆ సామాజిక అడవిలోకొచ్చి పాటికోతుల్ని చూసి పెద్దగా అరస్తున్నాయి.

ఆ కోతుల చేతుల్లో రకరకాల పండ్లూ, దుంపలూ వున్నాయి!

ఆ విషయాన్ని ఇంజక్షన్ చేయించుకున్న కోతులు గమనించేయి. అంతే! క్షణంలో వాటిమీద మెరుపుదాడిచేసి వాటి ఆహారాన్ని లాక్కున్నాయి. తాము తిన్నంత తిని సోమరి కోతులకు కడుపునిండా పెట్టేయి!

విభ్రాంతిపడి చూస్తూ వుండిపోయిన బయటికోతులమీంచి దృష్టి మరల్చకుండానే అడిగేడు చేకూకా —

'బాస్ మనం ప్రయోగించిన ఇంజక్షన్‌వల్ల కోతుల్లోనూ విశ్వవ్యాప్త భావం. పరిధుల్లేని ప్రేమా కలగాల్సి వుంటే మరిలా ఎందుకు



జరిగింది? మన కోతులు ఆహారంకోసం శ్రమించకుండా ఎవరో కష్టపడి సంపాదించుకున్న ఆహారంకోసం ఎందుకలా వెంపర్లాడిపోయాయి?'

చేకూకా వేసిన ప్రశ్నకు భావగర్భితంగా నవ్వేడు పోబ్రా!

ఆ ఎర్రటి ద్రవాన్ని విశ్వవ్యాప్తంగా మానవులందరికీ ఇంజక్షు చేసినప్పుడే మానవుల మధ్య విశ్వవ్యాప్త ప్రేమ అంకురిస్తుంది. ఎవరేనా ఇంజక్షన్ చేయించుకోకపోతే వారిని వెలివెయ్యడం, ప్రేమను పొందేందుకు అనర్హులుగా వారిని ప్రకటించి వెంటాడి వేధించే సైకాలజీ ఆ ఎర్రటి ద్రవంవల్ల ప్రాణి మెదళ్లో కలుగుతుంది!

ఆ విషయాన్నే చేకూకాకు వివరించి చెప్పాడు పోబ్రా.

చేకూకా మౌనంగా విన్నాడు.

'ఇంక మనం ఆ ఇంజక్షన్ను మనుషులమీద ప్రయోగించడానికి సిద్ధపడదాం' చెప్పాడు చేకూకా.

పోబ్రా వెనక్కు తిరిగాడు. లేబొరేటరీలోకి తిరిగి వెళ్లేందుకు ముందుకు కదిలాడు.

'అయితే మనం ఆ ద్రవాన్ని ఎవరికి ఇంజెక్టు చేద్దాం?' తన వెంట నడుస్తున్నా చేకూకాను దార్లోనే అడిగాడు పోబ్రా, అతని అభిప్రాయం తెలుసుకుందికి.

చేకూకా ఒక్క క్షణం ఆలోచించాడు. ఆపైన చిన్నగా గొంతెత్తి —

'ధ్యేయంచేరుకోటం అసాధ్యమని తెలిసినా సాహసాలు చేయడం భారతీయుల అలవాటు. మర ఫిరంగుల్ని కత్తులతో, తుపాకి తూటాలను వినాదాల ఉద్రేకంతో ఎదుర్కోవడం వీళ్లకు అనాదిగా వస్తోన్న ఆచారం! అలాంటిది ఇప్పటి మన కార్యక్రమానికి ఓ మంచి ధ్యేయం వుంది కనుక ముందుగా ఆ ద్రవాన్ని మనం భారతీయులమీదే ప్రయోగిద్దాం...''

'మనకు అందుబాట్లో ఎవరున్నారు? వాళ్లు ఇంజక్షన్ చేయించుకునేందుకు ఒప్పుకుంటారా?'' అనుమానంగా చూశాడు పోబ్రా.

చేకూకా అదోలా నవ్వాడు!

'బాస్! మన లేబొరేటరీలో సిబ్బంది మొత్తం భారతీయులే. వారిని మనం ఉపయోగించుకుందాం. వాళ్లయితే మనకు అందుబాట్లో వుంటారు. కనుక వాళ్లను మనం అనుక్షణం పరిశీలించి చూసే అవకాశం వుంటుంది' చెప్పాడు చేకూకా.

పోబ్రా తల ఎగురవేస్తూ తన ఛాంబర్లోకి ప్రవేశించాడు.

చేకూకా కూడా పోబ్రా వెంటే ఆ గాజుగదిలోకి వెళ్లేడు.

పోబ్రా గ్లాస్ బౌల్లో వున్న ఆ ఎర్రటి ద్రవంకేసి మురిపెంగా చూస్తో ''మిస్టర్ చేకూకా! మన సిబ్బందితో మాట్లాడి కార్యక్రమం ప్రారంభించండి'' అన్నాడు చేత్తో పొసలు రాసుకుంటూ!

'డన్' అని చేకూకా ఆ గ్లాస్ ఛాంబర్లోంచి బయటకు వెళ్లిపోయాడు.

◇ ◆ ◇

లేబొరేటరీలో కొద్దిరోజులుగా స్తబ్దత ఏర్పడింది. పోబ్రా పరిశోధన పూర్తయి ఎర్రటి ద్రవం తయారుకావడంతో ప్రస్తుతానికి అక్కడ ఎలాంటి ప్రయోగాలూ జరగడంలేదు.

ఎర్ర ద్రవం ప్రభావాన్ని ఇంకా పరిశీలించాలి. మనుషులమీద కూడా దాని ప్రభావం సక్రమంగా వుండి, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రాకపోతే సరే. అందుకు భిన్నంగా జరిగితే మాత్రం పరిశోధనను ఇంకా పొడిగించాల్సి వుంటుంది.

లేబొరేటరీ సిబ్బందికి ఇంజక్షన్లు చేసి వారం రోజులైంది.

సిబ్బందిలో రోజురోజుకూ వస్తున్న మార్పుల్ని జాగ్రత్తగా గమనిస్తున్నారు ప్రోబా, చేకూకా.

అప్పటికే ఇంజక్షన్ ప్రభావంతో సిబ్బంది అంతా బేల కళ్లతో దీనంగా చూస్తున్నారు. వారివారి దినవారి కార్యక్రమాలుకూడా మర్చిపోయి ప్రోబాకానీ, చేకూకాకానీ ఆదేశాలివ్వందే చొరవ చేసుకుని ఏపనీ చెయ్యడం లేదు. బాసులనుంచి ఆదేశాలు అందితే మాత్రం మీట నొక్కిన యంత్రాల్లా ఆ పని చేసుకుని పోతున్నారు యాంత్రికంగా!

ష్రోబా ఇంకా ఏవేవో గ్రంథాలను చదవడంలో పూర్తికాలాన్ని వినియోగిస్తోన్నందువల్ల సిబ్బంది వ్యవహారాలను చేకూకాయే పర్యవేక్షిస్తున్నాడు.

'బాస్! మన సిబ్బందిమీద ఎర్రద్రవం ప్రభావం గమ్మత్తుగా వుంది కదూ?'' అడిగాడు చేకూకా.

చదువుతోన్న పుస్తకాన్ని బల్లమీద గిరాటేసి తలెత్తి చూశాడు ప్రోబా.

చేకూకా చప్పట్లు కొట్టి దూరంగా నిలబడి ఉన్న ఒక వ్యక్తిని దగ్గరికి పిల్చేడు.

ఆ వ్యక్తి నమ్రతగా నడుస్తూ వచ్చి వినయంగా తలొంచుకుని వాళ్ల సమీపంలో నించున్నాడు.

'అన్నం తిన్నావా?' ఆ వ్యక్తిని అడిగాడు చేకూకా.

'తిన్లేదు' చెప్పేడా వ్యక్తి. అతడికి యాభై ఏండ్లకు పైగానే వుంటుంది వయసు. బాగా చదువుకున్నవాడే! ఎంతో జీవితానుభవం వుంది. ఇంజెక్షన్ చెయ్యకముందు ప్రతి విషయాన్ని ఎంతో స్వతంత్రంగా ఆలోచిం

## వెరైటీ


స్నేహితుడితో అన్నాడు రవి.

"ఎక్కడికి వెళ్లినా మా మామగారు ఏదైనా కొత్త తరహాలో చేస్తారు"

"ఏం చేసారేమిటి?"

"హైదరాబాద్ వెళ్లి గుండు చేయించుకుని తిరుపతి వెళ్లి ఓ నాలుగురోజులుండి వచ్చారు"

— కె.వి.మధుసూదన్‌రావు (కాకినాడ)



వి బాగోగులు నిర్ణయించేవాడు.

అలాంటి వ్యక్తి ఇంజెక్షన్ ప్రభావంతో పూర్తిగా తన స్వతంత్ర భావాలను కోల్పోయాడు.

ఆశ్చర్యంగా చూస్తున్నాడు ప్రొబా!

'చాలా లైమైంది. అన్నం ఎందుకు తిన్లేదు?'' మళ్లీ అడిగేడు చేకూకా.

'మీరు చెప్పలేదుగా... అందుకని' వినయంతో కుంచించుకుపోయేడు ఆ వ్యక్తి.

చేకూకా అదోలా ఒకసారి ప్రొబా కళ్లలోకి చూశాడు. మళ్లీ ఆ వ్యక్తివేపు తిరిగి 'మా పరిశోధన రహస్యంగా వుండేందుగ్గాను మీ అందరికీ ఇక్కడే బస ఏర్పాటు చేశాం. మీకు కావాల్సిన వసతులన్నీ సమకూర్చాం. మీరు అన్నీ యథేచ్ఛగా అనుభవించవచ్చు. కాకుంటే మా పర్యవేక్షణలో... అవునా?''

ఆ వ్యక్తి 'ఔను' అన్నట్లు తలూపేడు.

'మరి వేళకు భోజనం చెయ్యాలి మీరంతా'

ఆ వ్యక్తి 'సరే' అన్నట్లు తలూపేడు.

'మీకిప్పుడు జీతం ఎంత?' ఒక్క క్షణం మౌనం తర్వాత నిదానంగా అడిగేడు చేకూకా ఆ వ్యక్తిని.

'పది... పది వేలు'

'ఈ నెలనుంచి నీ జీతం ఐదువేలు తగ్గిస్తున్నాం. ఇష్టమేనా?' ఆ వ్యక్తి కళ్లలోకి సూటిగా చూస్తూ అడిగేడు చేకూకా.

'మీ ఇష్టమే నా ఇష్టం' క్లుప్తంగా చెప్పేడా వ్యక్తి.

చేకూకా పెద్దగా నవ్వేడు.

ప్రొబా అయోమయంగా చూస్తూ కూర్చున్నాడు.

ఆ వ్యక్తిని వెళ్లిపొమ్మని సైగచేసి ప్రొబావైపు తిరిగేడు చేకూకా.

'బాస్! అదీ మన సిబ్బంది మానసిక పరిస్థితి' చెప్పేడు చేకూకా.

'అతడి జీతం తగ్గిస్తున్నట్లు చెప్పింది జోక్ కదూ?' ప్రొబా, చేకూకా ముఖంలోకి చూస్తూ అడిగాడు కళ్లు విశాలం చేస్తూ.

'కాదుబాస్! నిజమే! ఇప్పటికే సిబ్బంది మొత్తానికీ జీతాలు తగ్గించాను'

'ఎవ్వరూ ఎదురు చెప్పలేదా?'

'చెప్పలేదు. మనం ఇంజెక్ట్ చేసిన ఎర్ర ద్రవం ప్రభావం అది. మనం వాళ్లను నియంతలుగా శాశించినా, క్రూరంగా వాళ్లను కట్టడి చేసినా వాళ్లు మనకు ఎదురు చెప్పరు. విశ్వమానవ సౌభ్రాతృత్వపు వూహల్లో తేలిపోతూ వాళ్ల నియంతృత్వాన్నికూడా క్రమశిక్షణగానే భావించి ఆరాధిస్తారు'

ప్రొబా నొసలు ముడిపడ్డాయి. హృదయాంతరాళాల్లో ఏవేవో ప్రకంపనలు మొదలయ్యేయి!

'ఇది శ్రమ దోపిడి కాదా? మనమే వాళ్లనలా దోపిడీ చేస్తూ సిద్ధాంతం పేరిట వాళ్లను ఉక్కుపంజరాల్లో బంధిస్తే ఎర్రద్రవం ప్రభావం వున్నంతకాలం సరే — తగ్గింతర్వాత విప్లవాలు లేవవూ?' అడిగేడు ప్రొబా.

చేకూకా మర్మగర్భంగా నవ్వి —

'బాస్! మనం పరిణామ వాదాన్నీ, భౌతిక వాదాన్నీ మరో కోణంలోంచికూడా చూడొచ్చు. పరిణామక్రమంలో తోకలూడిపోయిన కోతులే మనుషులు. ఇప్పుడు మనుషులకు తోకలూడిపోయే ప్రయోగం చెయ్యడం హాస్యాస్పదం అవుతుంది. తోకలు లేవుకనుక ...

సో... కాలాన్నిబట్టి స్ట్రాటజీ మార్చాలి. భౌతికంగా మనం ముందు కనిపించే వాస్తవాలను దృష్టిలో వుంచుకుని ఆ పరిస్థితుల్ని ప్రయోజన పెట్టుకుంటూ మనం మనుగడ సాగించాలి...''

'మరి విశ్వమానవ సౌభ్రాతృత్వం?'' బేలగా అడిగాడు ప్రొబా.

'కాలాన్నిబట్టి విశ్వమానవుల ఆర్థిక స్థిరత్వమే సౌభ్రాతృత్వానికి బాటలు వేస్తుంది. మనుషులు పరస్పరం ప్రేమించుకోవడం కార్యకారణ సంబంధమే! సిద్ధాంతం పేరిట ఎవరో చేసిన చట్రంలోనే అందరూ ముడుక్కుని జీవిస్తారనడం కేవలం ఉన్నతమైన ఊహేకానీ ఆచరణ సాధ్యంకాదు''

'మరి మన ప్రయోగం?'' అడిగేడు ప్రొబా, విచ్చిపోతోన్న మహో నిబ్బరానికి దర్పణంగా వణుకుతోన్న గొంతుతో!

'మీ ప్రయోగం ఔట్‌డేటెడ్. మనుగడకు పనికిరాని ఓ ఇరుకు ఊహ మాత్రమే' నిర్ద్వందంగా చెప్పేడూ చేకూకా.

ప్రొబా భారంగా నిట్టూర్చి లేచి నించున్నాడు. పదడుగులు నడిచి గ్లాస్‌డోర్స్‌లోంచి బయటకు చూసేడు.

సామాజిక అడవిలో ఎర్రద్రవం ఇంజెక్ట్ చేసిన కోతులు మందంగా కదుల్తున్నాయి. ఎవరో కొరడా పట్టుకుని వెనుక నించున్నట్టు యాంత్రికంగా ఒకదానిమీద ఒకటి ప్రేమను ప్రదర్శిస్తున్నాయి!

ప్రొబా దీనంగా మరోవేపు చూశాడు. మెదళ్లకు సీళ్లు వేసినట్టు ఎంతో మేధావులైన తన సిబ్బంది మొత్తం చూపుడువేళ్లతో గాల్లోనే ఏవేవో గీతలు గీస్తో నిష్కారణంగా నవ్వుతున్నారు. వాళ్ల వూహల్లో మెదుల్తోన్న అత్యంత ఉదాత్తమైన సమాజాన్ని ముందుగానే చూస్తో కామోసు!

'ఐ కాంట్ బేర్ ది హెల్' రెండు చేతుల్తో తలను గట్టిగా నొక్కిపట్టి పెద్దగా అరిచాడు ప్రొబా. లేబొరేటరీమీద క్రమంగా తన పట్టు సడలిపోతోందనిపించింది ప్రొబాకు. తన స్థానంలో చేకూకా తన కళ్లముందే మహోన్నతంగా ఎదిగిపోతున్న భావన...

ప్రొబా కాళ్లు భూమ్మీద స్థిరంగా నిలబట్టంలేదు.

నిలువెల్లా వణికిపోతున్నాడు ప్రొబా!

◇ ◆ ◇

రేడియోలో అప్పుడే బిబిసి వార్తలు ప్రసారమవుతున్నాయి.

'గోర్బచెవ్ పదవీ విరమణ చేసేరు. వారి స్థానంలో బోరిస్ ఎల్సిన్ అధికార బాధ్యతలు స్వీకరించేరు...'

◇ ◆ ◇

